క్లుప్తంగా

అభిలాష్‌కు స్ఫూర్తి శిఖరం అవార్డు



అవార్డు అందుకుంటున్న అభిలాష్

మంచిర్యాలటౌన్: పట్టణంలోని రాంనగర్‌కు చెందిన డాక్టర్ నూతి అభిలాష్ సోమవారం జాతీయ స్థాయి స్ఫూర్తి శిఖరం అవార్డును సాహితీ సామాజిక సేవా సంస్థ, ఆర్యాణి సకల కళావేదిక, శ్రీగౌతమేశ్వరా సాహితీ కళా సేవా సంస్థలు సంయుక్తంగా అందించాయి. విద్యారంగంలో రెండు ప్రపంచ రికార్డులను పొందిన అభిలాష్, విద్యారంగంలో ఉపాధ్యాయ రంగంలో సాహితీ, సామాజిక రంగంలో చేసిన కృషికి, సేవలకు గాను గుర్తింపుగా తనకు అవార్డు లభించిందని తెలిపారు.

పనులు పరిశీలన

జైపూర్: మండలంలోని ఇందారం రైల్వేట్రాక్ లైన్స్ పై ఓవర్ బ్రిడ్జి నుంచి రామారావుపేట గ్రామం వరకు వెళ్లే రోడ్డు మధ్యలో కల్వర్టు వర్షాకాలం వరదలతో కొట్టుకుపోయింది. కాగా స్థానిక రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు సర్పంచ్ నామాల సత్యవతి సింగరేణి జీఎం సంజీవరెడ్డి, పీవో పురుషోత్తంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు మరమ్మతు పనుల కోసం సోమవారం ప్రాజెక్టు మేనేజర్ సుధీర్ జక్కులవార్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వరదలకు దెబ్బతిన్న రోడ్డును క్షేత్రస్థాయిలో చూసి మరమ్మతు పనులు ప్రారంభించినట్లుగా తెలిపారు.

నూతన కార్యవర్గం



మంచిర్యాలటౌన్: నూతన సాహిత్య సంఘం ఆధ్వర్యంలో దేశభక్తి రచయితల సంఘాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సబ్బాని లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడిగా సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్యదర్శిగా తన్నీరు సురేశ్, ఉపాధ్యక్షులుగా టి.పార్థసారథి, గుండేటి యోగేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా పోకల వెంకటేశ్వర్లు, మేకల లింగమూర్తి, కోశాధికారిగా ఐవీ సుబ్బాయమ్మ, మహిళా కార్యదర్శి సిరిపురం వాణిశ్రీ, ఈసీ సభ్యులుగా కుడికాల జనార్దన్‌లను ఎన్నుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నెన్నెల: మండలంలోని జోగాపూర్, గంగారాం, మన్నెగూడం గ్రామాల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్ సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. గ్రేడ్–1 క్వింటాల్ ధాన్యానికి రూ.2,203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2,183ధర నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, గొల్లపల్లి ఎంపీటీసీ హరీష్‌గౌడ్, సర్పంచ్‌లు కామెర సుధ, బాపు, కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేష్, తోట శ్రీను, గట్టు బానేష్, పోచిరెడ్డి, గజేందర్‌సింగ్, మొహిద్ ఖాన్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు బోనాలు

వేమనపల్లి: మండల కేంద్రంలోని మధునపోచమ్మకు, కల్మలపేట మైసమ్మతల్లి గ్రామ దేవతలకు భక్తులు బోనాలు సమర్పించారు. ఎంపీటీసీ సంతోష్ కుమార్, నీల్వాయి సర్పంచ్ మధు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూర్ సమ్మయ్య మాదిగ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

అక్షింతలతో శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

తాండూర్: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో తాండూర్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర సాగింది. జనవరి 22న అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామచంద్రుని పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించిన అక్షింతలు సోమవారం మండలంలోని కిష్టంపేట ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా అక్షింతలకు పూజలు నిర్వహించిన భక్తులు అక్కడి నుంచి తాండూర్ పురవీధుల గుండా అక్షింతలను పల్లకిలో ఉంచి అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మంచిర్యాలటౌన్: సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



కాసిపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్



మంచిర్యాలటౌన్: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దివాకర్‌రావు



దండేపల్లి: క్రైస్తవుల ఊరేగింపు



లక్సెట్టిపేట: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



నెన్నెల: చిత్తాపూర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ రాజేశ్



కాసిపేట: ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

ఘనంగా క్రిస్మస్ సంబురాలు

సాక్షి నెట్‌వర్క్: క్రిస్మస్ వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు ఇళ్లను రంగు రంగుల దీపాలు, స్టార్లు క్రిస్మస్ ట్రీలతో అలంకరించుకున్నారు. చర్చీలకు క్రైస్తవులు అధికసంఖ్యలో తరలివచ్చి క్రీస్తు ఆరాధనలో తలామునకలయ్యారు. ప్రత్యేక గీతాలు ఆలపించారు. తెల్లవారుజాము నుంచి చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నరావతారిగా ఈ లోకంలో జన్మించిన ఏసుక్రీస్తు భూమిపై తాను చూపిన ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. క్రీస్తు జననం, శాంతి సందేశాలను పాస్టర్లు వినిపించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ, లక్సెట్టిపేట, ముల్కల్లలోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాసిపేటలోని కల్వరి మినిస్ట్రీ చర్చిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొని భక్తుల నుద్దేశించి మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్‌తో ఆశీర్వాదం తీసుకున్నారు. పలు చర్చిల్లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



బెల్లంపల్లి: సీఎస్ఐ చర్చిలో ప్రవచనాలు చేస్తున్న అశోక్



రామకృష్ణాపూర్:సీఎస్ఐ చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్



చెన్నూర్: ప్రవచనాలు చేస్తున్న పాస్టర్ గోవర్ధన్



వేమనపల్లి: కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్



భీమారం: కేక్ కట్ చేస్తున్న పాస్టర్, క్రిస్టియన్స్



చెన్నూర్ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



జైపూర్ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న చర్చిపాస్టర్, ప్రజాప్రతినిధులు, నాయకులు



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలోని దిలివింగ్ గాడ్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ పాల్‌రెడ్డి



రామకృష్ణాపూర్: ప్రత్యేక గీతాన్ని ఆలపిస్తున్న కళాకారులు

'నూతన గనుల ఏర్పాటు ఏఐటీయూసీతోనే సాధ్యం'



కాసిపేట గనిపై మాట్లాడుతున్న శంకర్

కాసిపేట: సింగరేణి సంస్థ బాగుండి కార్మికుల హక్కులు సాధించుకోవాలంటే పోరాడే సంఘాన్ని గెలిపించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్ కోరారు. మందమర్రి ఏరియా కాసిపేట గనిపై సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి రక్షించి నూతనంగా వచ్చిన ఉద్యోగులకు భవిష్యత్ ఉద్యోగ రక్షణ, నూతన గనుల ఏర్పాటు జరగాలంటే ఏఐటీయూసీతోనే సాధ్యమన్నారు. కార్మికుల పక్షాన పోరాడే సంఘం, ప్రాణత్యాగాలు చేసిన సంఘం ఏఐటీయూసీ అని కార్మికులు ఆలోచించి ఏఐటీయూసీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచి ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, నాయకులు నాగేశ్వరరావు, రాజేందర్, శ్రీహరి, బొద్దుల వెంకటేష్, లింగయ్య, సంపత్, మహేష్ తదితరులున్నారు.

'ఎస్టీపీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం'

జైపూర్: మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలను గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే పరిష్కరిస్తామని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్‌రావు, భీమ్‌రావు, సెంట్రల్ కమిటీ సభ్యులు శీలం చిన్నయ్య తెలిపారు. పవర్ ప్లాంట్‌లో సోమవారం గేట్‌మీటింగ్ నిర్వహించారు. 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎస్టీపీపీ ఐఎన్టీయూసీ ప్రతినిధి గడ్డం రాకేశ్ ద్వారా పవర్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలను వారికి వివరించగా, త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు తిరుపతిరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'సాధించిన హక్కులు చూసి ఓటెయ్యండి'

శ్రీరాంపూర్: సింగరేణిలో గడిచిన పదేళ్లలో తాము కార్మికులకు సాధించిపెట్టిన హక్కులను చూసి ఓటెయ్యాలని టీబీజీకేఎస్ ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా టింబర్‌యార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు ఇప్పించామన్నారు. కారుణ్య ఉద్యోగాలు చేస్తున్న వారందరూ టీబీజీకేఎస్‌కు రుణపడి ఉండాలన్నారు. లాభాల్లో 16శాతం ఉన్న వాటాను 32శాతంకు పెంచి ఇచ్చామన్నారు. కార్మికులకు ఉచిత విద్యుత్, క్వార్టర్లకు ఏసీ సౌకర్యం కల్పించామన్నారు. దీంతో పాటు తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంట్ కల్పించామన్నారు. కార్మికులు విజ్ఞతతో ఆలోచించి టీబీజీకేఎస్‌ను తిరిగి గెలిపించాలన్నారు. సమావేశంలో ఆ యూనియన్ బ్రాంచీ నాయకులు బండి రమేశ్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, బానోత్ రాజు పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

'ఒక్కసారి అవకాశం ఇవ్వండి'

శ్రీరాంపూర్: ఎన్నికల్లో ఒక్కసారి సీఐటీయూకి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆ యూనియన్ డెప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ తెలిపారు. ఆర్కే న్యూటెక్ గనిలో సోమవారం ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికులు నేడు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, దీనికి ఇప్పటివరకు గెలిచిన సంఘాలే కారణమన్నారు. కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే ఏకైక సంఘం సీఐటీయూసీ మాత్రమేనన్నారు. రాజకీయ జోక్యం పోతేనే సంస్థ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇది సీఐటీయూ గెలిస్తేనే సాధ్యం అవుతుందన్నారు. సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆ యూని యన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఉపాధ్యక్షులు కస్తూరి చంద్రశేఖర్, నాయకులు సంఘం రాజయ్య, సదానందం, సుధాకర్ పాల్గొన్నారు.

'చుక్క గుర్తుకు ఓటెయ్యండి'

మందమర్రిరూరల్: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో చుక్క గుర్తుకు ఓటేసి ఏఐటీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ కోరారు. మందమర్రి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లపై సోమవారం పర్యటించారు. కార్మికులను కలుసుకుని మాట్లాడారు. ప్రభుత్వ అనుబంధ సంఘాలను గెలిపిస్తే సింగరేణి సంస్థను నిలువునా దోపిడీ చేస్తారన్నారు. కార్మిక హక్కుల సాధన, సింగరేణి పరిరక్షణ ఒక్క ఏఐటీయూసీతోనే సాధ్యమన్నారు. ఆయన వెంట ఆ యూనియన్, సీపీఐ నాయకులు సుదర్శన్, శ్రీనివాస్, సాంబయ్య, మనోహర్, తిరుపతి, సంపత్ ఉన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి



మంచిర్యాలటౌన్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

బెల్లంపల్లి/దండేపల్లి/మంచిర్యాలటౌన్/రామకృష్ణాపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): మాజీ దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. బెల్లంపల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్, బోయిని హరికృష్ణ, జయరామరావు, కమలాకర్‌రావు, రాకేశ్ రెన్వా, రెడ్డిమల్ల అశోక్, ముదాం మల్లేశ్, పల్లి రాకేశ్, కొండవీటి వేణు, మేన సూరి, ఆకుల సంతోశ్, తరుణ్‌సింగ్, రాజేందర్, తిరుమల, దండేపల్లిలో బీజేపీ జిల్లా నాయకులు కార్తీక్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు రాకేష్, బూత్ అధ్యక్షుడు రవీందర్, రామకృష్ణాపూర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరుముళ్ల పోషం, మాసు సత్యనారాయణ, వేముల అశోక్, బంగారు వేణుగోపాల్, ధన్‌సింగ్, హాజీపూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, బెల్లంపల్లిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తాండూర్: మండలంలోని కబీర్ కూతురు వివాహానికి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈసా ఇద్రీస్ స్థానిక నాయకులతో కలిసి కబీర్ కుటుంబానికి సోమవారం అందజేశారు.